సమస్యల పరిష్కార వేదిక 'స్పందన'

ప్రజాశక్తి - నరసాపురం

ప్రజా సమస్యకు చక్కని పరిష్కార వేదిక స్పందన అని నరసాపురం ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్ అన్నారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 30 పిర్యాధులు వచ్చాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత శాఖాధికారులకు పంపించి పరిష్కరించాలని చెప్పారు.

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఆర్‌డిఒ

పరిహారం.. పరిహాసం..!

రైతుల పట్ల ప్రభుత్వానికి కనికరం లేకుండా పోయింది. మిచౌంగ్ తుపాను పంట నష్ట పరిహారం అందించడంలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. ఖరీఫ్ పంట దెబ్బతినడంతో దాళ్వా పెట్టుబడులకు రైతులు నానా ఇబ్బందులు పెడుతున్నారు. పెట్టుబడి సాయం అందిస్తే ఎంతో కొంత ఊరటనిస్తుందని అన్నదాత ఆశగా ఎదురుచూస్తున్నాడు. సంక్రాంతి పండుగకు ముందే పరిహారం ఇస్తామని చెప్పిన పాలకులు పట్టించుకోకపోవడంతో రైతులు మౌనంగా రోదిస్తున్న పరిస్థితి నెలకొంది.

రైతులకు అందని మిచౌంగ్ తుపాను పంట నష్టం

రెండు జిల్లాలో 87 వేల ఎకరాల్లో పంటలకు దెబ్బ

అన్నదాతకు అందాల్సిన నష్టపరిహారం సుమారు రూ.41 కోట్లు

సంక్రాంతికి ఇస్తానంటూ ప్రభుత్వం వాగ్దానం

ఇప్పటికీ అతీగతీలేని పరిస్థితి

దాళ్వా పెట్టుబడులకు రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

గడిచిన ఖరీఫ్‌లో పశ్చిమ, ఏలూరు జిల్లాలో దాదాపు నాలుగు లక్షల ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పొగాకు, మినుము, పత్తి, వేరుశెనగ వంటి అనేక పంటలను రైతులు సాగుచేశారు. పంట చేతికొచ్చి మాసూలు ప్రారంభించిన సమయంలో ఒక్కసారిగా మిచౌంగ్ తుపాను విరచుకుపడి విలయతాండవం సృష్టించింది. దీంతో ఏలూరు జిల్లాలో 37,936 ఎకరాలు, పశ్చిమలో 49,495 ఎకరాలు మొత్తం 87,431 ఎకరాల్లో రైతులు పంట కోల్పోయారు. ఈ లెక్కలు కేవలం 33 శాతం పైన దెబ్బతిన్న పంటలు మాత్రమే. 30 శాతంలోపు దెబ్బతిన్న పంట ఇంకా వేలాది ఎకరాల్లో ఉన్నప్పటికీ నిబంధనల పేరుతో ప్రభుత్వం లెక్కల్లోకి తీసుకోకుండా పక్కకు పెట్టేసింది. తుపాను దెబ్బకు అత్యధికంగా వరి పంట 69,697 ఎకరాల్లో దెబ్బతింది. మినుము, పొగాకు, పత్తి పంటలు సైతం దెబ్బతిన్న పరిస్థితి ఉంది. సంక్రాంతికి ముందే పంట నష్టపరిహారం అందిస్తామంటూ సిఎం జగన్ ప్రకటించారు. మిచౌంగ్ తుపానుకు దెబ్బతిన్న పంటలకు సంబంధించి ఏలూరు జిల్లాలో రూ. 14.87 కోట్లు, పశ్చిమగోదావరి జిల్లాలో రూ.26.06 కోట్లు సుమారు మొత్తం రూ.41 కోట్ల వరకూ రైతులకు అందాల్సి ఉంది. సంక్రాంతి పండుగ పూర్తయ్యి నెలరోజులు గడుస్తున్నా ఇప్పటికీ రైతులకు పరిహారం అందని పరిస్థితి. ఖరీఫ్‌లో ఆరుగాలం పండించిన పంట చేతికొచ్చే సమయంలో దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఎకరాకు రూ.35 వేలకు పైగా పెట్టుబడులు పెట్టిన రైతులకు చిల్లిగవ్వ చేతికందని పరిస్థితి ఏర్పడింది. రెండెకరాలు సాగుచేసిన రైతు దాదాపు రూ.70 వేలకు పైగా నష్టపోగా, ఐదెకరాలు సాగుచేసిన రైతు దాదాపు రూ.రెండు లక్షల వరకూ నష్టాన్ని చవిచూశారు. జిల్లాలో 80 శాతం సాగు కౌలు రైతులే చేస్తున్నారు. దీంతో కౌలు రైతులకు కోలుకోలేని దెబ్బతగలింది. ఖరీఫ్ దెబ్బతినడంతో రైతులకు చేతిలో చిల్లిగవ్వలేకుండా పోయింది. దీంతో దాళ్వాపెట్టుబడుల కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. పంట నష్టం అందిస్తే ఎంతోకొంత ఆసరాగా ఉంటుందని అన్నదాత కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తున్నాడు. ప్రభుత్వం మాత్రం రైతులను పరిహారం అందించకుండా పరిహసిస్తున్న దుస్థితి కొనసాగుతోంది. ఎన్నికల నోటిఫికేషన్ వెలుబడితే ఎన్నికలు పూర్తయ్యి కొత్త ప్రభుత్వం కొలువుదీరే వరకూ రైతులకు పంట నష్ట పరిహారం అందే అవకాశం లేకుండా పోనుంది. దీంతో నష్ట పరిహారం వెంటనే విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని అన్నదాత కోరుతున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం పంట నష్ట పరిహారం వెంటనే విడుదల చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

కరువుతో దెబ్బ .. పంటలకు నష్టపరిహారం సం'గతేంటి'..!

ఖరీఫ్ సీజన్‌లో ఏర్పడిన వర్షాభావ పరిస్థితులతో ఏలూరు జిల్లాలో తీవ్ర కరువు ఏర్పడింది. చింతలపూడి, చాట్రాయి, కామవరపుకోట, ద్వారకాతిరుమల, బుట్టాయగూడెం వంటి అనేక మండలాల్లో రైతులు తీవ్ర దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొన్నారు. సాగునీరు లేక పంటలు ఎండిపోవడంతో పశువుల మేతగా వదిలేయాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారుల లెక్కల ప్రకారం కరువు నేపథ్యంలో దాదాపు 12 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తేల్చారు. ఏలూరు ఎంపీ కోటగిరి శ్రీధర్, చింతలపూడి ఎంఎల్‌ఎ ఎలిజా, మిగిలిన ప్రజాప్రతినిధులు దెబ్బతిన్న పంటలను పరిశీలించి పరిహారం అందేలా చేస్తామని రైతులకు మాటిచ్చారు. జిల్లాలో ఏ ఒక్క మండలాన్నీ కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించలేదు. నిబంధనల పేరుతో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కూడా ఇవ్వని పరిస్థితి నెలకొంది. కరువుతో దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించాలని రైతులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - భీమవరం

జగనన్నకు చెబుదాం, స్పందన సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలలా ప్రజల నుంచి వచ్చిన 230 వినతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని, సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా స్వీకరించిన అర్జీలకు తప్పనిసరిగా ఎండార్స్మెంట్ అంద జేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు అర్జీదారులకు ఇచ్చే ఎండార్స్మెంట్‌ను కార్యాలయాల వద్దకు పిలిపించి అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి డిఆర్‌ఒ బి.శివనారాయణరెడ్డి, ట్రెయినీ డిప్యూటీ కలెక్టరు, ఇన్‌ఛార్జి జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ కానాల సంగీత్ మాధర్, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, ఇన్‌ఛార్జి డిఆర్‌డిఎ పీడీ ఎంఎస్ ఎస్ వేణుగోపాల్, ఇన్‌ఛార్జి జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఎం. నాగలత పాల్గొన్నారు.

వికలాంగులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

కలెక్టరు ప్రశాంతికి వినతి

ఎపి వికలాంగ సంఘాల ఐక్య కార్యచరణ సమితి జిల్లా జెఎసి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతికి వినతిపత్రం అందజేశారు. జిల్లా అధ్యక్షులు దిడ్ల సురేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొమ్మిడి అప్పారావు, కార్యనిర్వాహక సభ్యులు కందుల సురేష్, మరో 17 మంది సభ్యులు కలిసి 20 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించి సమస్యలు విన్నవించారు. ముఖ్యంగా ఆర్‌పిడి యాక్ట్ 2016 వెంటనే అమలు చేయాలన్నారు. వికలాంగులకు అంత్యోదయ అన్న యోజన రేషన్ కార్డు మంజూరు చేయాలని, సామాజిక పెన్షన్ రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచాలని కోరారు. వారి సమస్యల పట్ల జిల్లా కలెక్టరు సానుకూలంగా స్పందించారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - భీమవరం

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విధులు నిర్వహించే ఎన్నికల నోడల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. కలెక్టరేట్లో ఎన్నికల నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. పిఒ, ఎపిఒ, సహాయ సిబ్బంది వివరాలను ఆన్‌లైన్ డేటా ఎంట్రీ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేసేవిధంగా డిడిఒలు బాధ్యత వహించాలని ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహణలో ఏ ఒక్కరికీ మినహాయింపు ఉండదన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే పోలింగ్ అధికారులకు, సిబ్బందికి త్వరలో పోలింగ్ ప్రక్రియపై వర్క్‌షాపు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి, జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్ అప్పారావు, డిపిఆర్‌ఒ టి.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఆర్‌టిసి డిపిటిఒ ఎ.వీరయ్య చౌదరి, జిల్లా రవాణా శాఖ అధికారి టి.ఉమా మహేశ్వరరావు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల

ప్రజాశక్తి - నరసాపురం

రానున్న రోజుల్లో జరగనున్న ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలని జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల అన్నారు. సోమవారం నరసాపురం వైఎన్ కళాశాలలో జిల్లా జిఇఎస్‌ఎల్, ఎపిఎల్‌ఎ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్‌షాప్ ఆన్ డిపార్ట్మెంట్, వల్నార్బులిటి మ్యాపింగ్ కార్యక్రమంలో ఎస్‌పి పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని పలువురు పోలీసు అధికారులు, సిబ్బందికి అవగాహనా సదస్సు నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా జరిపేందుకు కీలకమైన భద్రత, ఎన్నికల నిబంధనల నియమావళి తదితర అంశాలను వివరించారు. ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్దేశించిన మార్గదర్శకమైన అనుసరిస్తూ పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్‌పి వి.భీమారావు, డిఎస్‌పిలు కె.రవి, మనోహరి చారి, వి.నారాయణ స్వామి రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - యలమంచిలి

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి దేవ సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంఇఒకు సోమ వారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రమాద బీమా అమలు చేయాలని, రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, తదితర డిమాండ్లను అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దింట్లు, సత్యనారాయణ, రజని, మంగతాయారు, శకుంతల పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న కార్మికులు

కిషోర్, గోవిందరాజును పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

పలువురు వైసిపి నేతల డిమాండ్

ప్రజాశక్తి - ఆచంట

ఆచంటకు చెందిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వైట్ల కిషోర్‌కుమార్, సిద్ధాంతం గ్రామానికి చెందిన కడలి రామనాగగోవిందరాజులను వైసిపి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని జెడ్‌పిటిసి సభ్యులు, ఎంపిపిలు, పలువురు నాయకులు డిమాండ్ చేశారు. మండలంలోని ఎఎంసి కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోడూరు జెడ్‌పిటిసి సభ్యులు గుంటూరి పెద్దిరాజు మాట్లాడుతూ కొంతకాలంగా పార్టీలో ఉంటూ పార్టీ కార్యకలాపాలకు హాజరవ్వకుండా స్వలాభం కోసం స్థానిక ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. వాళ్ల వ్యవహారాలు చూస్తుంటే టిడిపిలో కలిసినట్లుగా అనిపిస్తుందన్నారు. ఎంఎల్‌ఎపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గాన్ని ముందంజలో తీసుకెళ్లే విధంగా కృషి చేస్తున్న ఆయనపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. గత పది రోజుల నుంచి నిర్వహిస్తున్న మనసారా ఆసరా సంబరాలు దిగ్విజయం కావడంతో ఓర్వలేక తెలుగుదేశం కార్యకర్తలతో కుమ్మక్కై ఇటువంటి రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. పార్టీని దెబ్బ తీసేందుకు దుష్ప్రచారం చేస్తున్న ఇటువంటి వ్యక్తులను పార్టీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదివారం సమావేశానికి హాజరైన వారు నిజమైన నాయకులు కాదన్నారు. అనంతరం కిషోర్, గోవిందరాజులను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని తూర్పు క్యాంపు కార్యాలయంలో ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి వెంకటనారాయణరెడ్డి, పోడూరు మండల కన్వీనర్ పిల్లి నాగన్న, ఎఎంసి ఛైర్మన్ చిల్లే లావణ్య, మండల సర్పంచుల ఛాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్, సర్పంచులు కోట సరోజినీ వెంకటేశ్వరరావు, జక్కంశెట్టి చంటి, జెడ్‌పిటిసి సభ్యులు కర్రి సుభాషిని, కర్రి అనురాధ, దంపనబోయిన బాబూరావు, చిన్న ఏడుకొండలు, చింతపల్లి గురుప్రసాద్, పోతుమూడి రామచంద్రరావు, శివాజీరాజు, పెనుగొండ మండల ఉపాధ్యక్షులు పులిదిండి వెంకటేశ్వర్లు, చిన్నం బాపిరెడ్డి, గుడాల చంటి, పైడి ఏసుబాబు పాల్గొన్నారు.

స్కూల్ స్వీపర్ల బకాయి వేతనాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - నరసాపురం

పట్టణంలో వివిధ మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ స్వీపర్లకు జిఒ 21 ప్రకారం గత ఏప్రిల్ నుంచి బకాయి వేతనాలు ఇవ్వాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావుకు స్వీపర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి మున్సిపాల్టీ స్కూల్లో పనిచేస్తున్న స్లీపర్లకు జీతాలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో పోరాటం చేసినా గత ప్రభుత్వాలు పెడచెవిని పెట్టిన సందర్భంలో హైకోర్టు నుంచి ఆర్డర్ తెచ్చుకుని నాలుగు వేల రూపాయల జీతాన్ని ఆయా మున్సిపాల్టీ ద్వారా పొందుతున్నామన్నారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ స్కూల్ స్వీపర్ల జీతాలను స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. దీనికి నిరసనగా అనేక పోరాటాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ స్కూల్ స్వీపర్లను యథావిధిగా ఆయా స్కూల్లో కొనసాగిస్తూ జీతాలను మున్సిపాల్టీ ఇవ్వాలని జిఒ 21ని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ క్రమంలో పెండింగ్ జీతాలు చెల్లించాలని కమిషనర్‌ను కోరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము, స్కూల్ స్విపర్లు జి.లక్ష్మీజ్యోతి, ఎం.సీతమ్మ, ఎ.పద్మ, డి.సత్యదేవి, ఎం.దేవి, ఎ. నాగమ్మ, వేగి.వెంకటలక్ష్మి, షేక్ షాలియా బేగం పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్కూల్ స్వీపర్లు, నేతలు

అప్రెంటీస్ విధానాన్ని ఉపసంహరించుకోవాలి

యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి

జిఒ ప్రతుల దహనం

భీమవరంలో...

పాలకొల్లులో..

ప్రజాశక్తి - భీమవరం

ఉపాధ్యాయ నియామకాల్లో బానిస వ్యవస్థగా ఉన్న అప్రెంటీష్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి డిమాండ్ చేశారు. అప్రెంటీస్ విధానం రద్దు చేసి రెగ్యులర్‌గా జరపాలని భీమవరంలో యుటిఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయం నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ సెంటర్ వద్ద డిఎస్‌సికి సంబంధించిన జిఒ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా గోపీమూర్తి మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాలు 1994 నుంచి 2012 వరకు 18 ఏళ్ల రాజీ లేని పోరాటం చేసి అప్రెంటీష్ వ్యవస్థను రద్దు చేసుకుంటే వైసిపి ప్రభుత్వం ఆ విధానంలో డిఎస్‌సి నియామకాలు చేపట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. వెంటనే 117జిఒను రద్దు చేసి 30 వేల పోస్టులతో మెగా డిఎస్‌సిని రెగ్యులర్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, జిల్లా కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, జిల్లా కార్యదర్శులు కెసిహెచ్.సాయిరాం, కెఎస్.రామకృష్ణరాజు, జి.రామకృష్ణరాజు, సిహెచ్.కుమార్, బాబ్జీ, నాయకులు కె.త్రిమూర్తులు, పి రమణరాజు, కట్టా మల్లేశ్వరరావు, బి.నాగబాబు, జి.సుధాకర్, కెఎస్‌ఆర్‌సిహెచ్.కుమార్, పాషా, అమీర్, జి.సుకుమార్, ఎం.శివరామరాజు, గంగాధర్, సాయిరాం, తిలక్, నరేష్ పాల్గొన్నారు.

పాలకొల్లు : ఉద్యోగులు ఎన్నో పోరాటాలు చేసి అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేసుకున్నారని, మళ్లీ వైసిపి ప్రభుత్వం డిఎస్‌సి-2024 నోటిఫికేషన్ ఇచ్చి అప్రెంటిస్ విధానాన్ని తీసుకొచ్చిందని, ఈ విధానానికి వ్యతిరేకంగా యుటిఎఫ్ నేతలు జిఒ కాపీలను తగులబెట్టారు. పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్‌లో సోమవారం సాయంత్రం జిఒ కాపీలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, సహాధ్యక్షులు, రాజశేఖర్, జిల్లా కార్యదర్శి పి.క్రాంతికుమార్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పిల్లి శ్రీనివాసరావు, పాలకొల్లు పట్టణ అధ్యక్షులు రాంజీ కుమార్, కార్యదర్శి కె.త్రినాథ్, యలమంచిలి మండల గౌరవ అధ్యక్షులు జగ్గారావు, పాలకొల్లు రూరల్ అధ్యక్షులు శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రకాష్, పోడూరు అధ్యక్షులు క్షామమూర్తి, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

ఓటు వేయడం పౌరుల బాధ్యత

ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి శివన్నారాయణరెడ్డి

ప్రజాశక్తి - భీమవరం

ఓటు వేయడం ప్రతి పౌరుడు బాధ్యతగా స్వీకరించాలని ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణరెడ్డి సూచించారు. జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వీప్ యాక్టివిటీలో భాగంగా ప్రజలతో ఆయన సోమవారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటు విలువైందన్నారు. ఓటు ప్రజా స్వామ్య పరిరక్షణకు మూలధారమని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఓటు నమోదు చేయించుకోవడం, పక్కవారితో కూడా నమోదు చేయించడం ఓటు వేయడం ప్రతి పౌరుడి అత్యంత బాధ్యత అన్నారు. విద్యావంతులు నిరక్షరాస్యులకు ఓటు విలువ తెలియజెప్పాలన్నారు. ఓటు వేయక పోవడం నేరమని, భారత ఎన్నికల కమీషన్ దేశ వ్యాప్తంగా ఈ అంశంపై విస్తృత ప్రచారం చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వార్డు, గ్రామ సచివాలయాల అధికారి కెసిహెచ్.అప్పారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ శ్రీ రంగసాయి, ప్రచార కమిటీ సభ్యులు పిప్పళ్ల ప్రసాద్, షేక్ ఖాన్ భాషా, వయోవృద్ధుల సంక్షేమ అప్పిలేటు సభ్యులు మేళం దుర్గాప్రసాదు, ప్రజలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న శివన్నారాయణరెడ్డి


కళ్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న కారుమూరి

పాలకొల్లులో కళ్యాణ మండపం ప్రారంభం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు వంటి చిన్న పట్టణాల్లో ఆధునిక మినీ కళ్యాణ మండపాలు ప్రజలకు అందుబాటులో ఉండటం హర్షనీయమని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. పాలకొల్లు అడబాల గ్రూపునకు చెందిన ఎ కన్వెన్షన్‌ను మంత్రి సోమవారం ప్రారంభించారు. జిల్లా ముఖ్యులు గతంలో దిండి, పాలవల్లి వంటి అతిథి గృహాలకు వెళ్లేవారని, అయితే ఇప్పుడు పట్టణంలోనే అందుబాటులో ఉండటం ఖర్చు, సమయం కలిసి వస్తుందని యాజమాని అడబాల వెంకటరమణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు, మాజీ మంత్రి చేగొండి హరరామజోగయ్య, పాలకొల్లు ఇన్‌ఛార్జి గుడాల గోపీ, టిటిడి సభ్యులు మేకా శేషుబాబు, ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఎ బంగారు ఉషారాణి, గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ , చెల్లెం ఆనందప్రకాష్, పోలిశెట్టి దాసు పాల్గొన్నారు.

16న గ్రామీణ బంద్ జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - పెనుగొండ

ఈ నెల 16వ తేదీన జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని ఐక్య వేదిక పిలుపునిచ్చింది. ఈ మేరకు పెనుగొండ సిఐటియు కార్యాలయం వద్ద సోమవారం కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆకుల హరేరామ్ మాట్లాడుతూ ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా, నాలుగు కార్మిక కోడ్లు తెచ్చిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్.వెంకటేశ్వరరావు, మాదాసు నాగేశ్వరరావు, దుర్గ, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ఈశ్వర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వ్యవసాయాధికారులు

వంతులవారీ విధానంలో సాగునీరు

ప్రజాశక్తి - గణపవరం

మండలంలో వరి సాగుకు కావాల్సిన నీటిని వంతులవారీగా రైతులకు అందించనున్నట్లు వ్యవసాయ సహాయ సంచాలకులు పి.మురళీకృష్ణ, మండల ఎఒ ప్రసాద్ తెలిపారు. మండలంలోని సరిపల్లిలో రైతుభరోసా కేంద్రంలో సోమవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశానికి సలహా మండలి అధ్యక్షులు కూచంపూడి జగపతిరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ, ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీకి రైతులు ఇ క్రాప్, ఇ కెవైసి పూర్తి చేసుకోవాలని చెప్పారు. రైతులకు కావాల్సిన ఎరువుల స్థానిక రైతు భరోసా కేంద్రాల వద్ద దొరుకుతాయన్నారు. వరి పంట మీద వచ్చే తెగుళ్ల నివారణపై రైతులకు వివరించారు. ఈ సమావేశంలో మండలంలోని సలహా మండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.


సుబ్బారెడ్డితో శ్రీనివాసరావు

సుబ్బారెడ్డిని కలిసిన శ్రీనివాసరాజు

ప్రజాశక్తి - కాళ్ల

వైసిపి రాజ్యసభ అభ్యర్థిగా వైవి.సుబ్బారెడ్డి పేరు ఖరారైంది. రాజ్యసభ సభ్యులుగా నియమితులైన వైవి.సుబ్బారెడ్డిని నామినేషన్ సందర్భంగా రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ పాతపాటి వెంకట శ్రీనివాసరాజు (వాసు)సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. వాసుతో పాటు ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు, టిటిడి సభ్యులు మందలపర్రు సుబ్బరాజు ఉన్నారు.

ఎస్‌పి అజితను అభినందిస్తున్న జర్నలిస్టులు

ఎస్‌పి అజితకు జర్నలిస్టుల అభినందనలు

ప్రజాశక్తి - నరసాపురం

పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌పిగా బాధ్యతలు చేపట్టి తొలిసారిగా నరసాపురం స్పందనకు విచ్చేసిన ఎస్‌సి అజిత వెజెండ్లను నరసాపురం ప్రెస్ క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అభినందించి తెలిపారు. అమెరికాలో లక్షలాది జీతం వచ్చే ఉద్యోగాన్ని వదులుకుని సివిల్స్ ద్వారా ఎస్‌పిగా పేదలకు సేవలందిస్తున్న అజిత యువతకు ఆదర్శమన్నారు. జిల్లా ఎస్‌పిగా అజిత మంచి పేరు తెచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. ఎస్‌పికి అభినందనలు తెలిపిన వారిలో ప్రెస్‌క్లబ్ సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు మురళీధర్, వి.ఆనంద్‌కుమార్, కృష్ణ భగవాన్, కె.బాలకృష్ణ, పి.తాతాజీ, పండు, ఎ.కొండబాబు, సిహెచ్.రాజేష్, బి.రాజ్‌కుమార్ ఉన్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

ప్రజాశక్తి - మొగల్తూరు

మండలంలోని తీర ప్రాంత గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కెపిపాలెం నార్త్, సౌత్, పేరుపాలెం సౌత్ గ్రామాలతో పాటు మొగల్తూరులోని నక్కావారిపాలెం, ఇంజేటివారిపాలెం ప్రాంతాల్లో శివారు ప్రాంతాలకు సాగు నీరందేలా పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. సోమవారం కెపిపాలెం నార్త్ గ్రామంలో శివారు ప్రాంతాలకు సాగు నీరు అందకపోవడంతో పంట బోదెలో నిలిచిపోయిన మట్టిని తవ్వి, గుర్రపుడెక్కను, తూడును తొలగించే పనులు చేపట్టామని ఇన్‌ఛార్జి ఎపిఒ జె.వెంకటేశ్వరరావు తెలిపారు.


మహిళకు ఇస్త్రీ పెట్టె బహూకరిస్తున్న జనసేన నేతలు

మహిళకు ఇస్త్రీ పెట్టె అందజేత

ప్రజాశక్తి - ఆచంట

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి జనసేన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని జనసేన పార్టీ మండలాధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్ అన్నారు. ఆచంట శుక్రవారం సంత మార్కెట్ వీధిలో ఉన్న పశువుల ఆసుపత్రి ఎదురుగా నివసిస్తున్న వితంతు మహిళ కుమారి అద్దె ఇంట్లో ఉంటూ కులవృత్తిలో భాగంగా ఇస్త్రీ చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటుంది. ఈ నేపథ్యంలో గత నెలలో గుర్తు తెలియని వ్యక్తులు చేతి వృత్తికి సంబంధించిన ఇస్త్రీ పెట్టెను అపహరించుకుపోయారు. దీంతో ఆమె ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న జనసేన పార్టీ గ్రామ సభ్యులు ఆమెకు అండగా నిలిచి నూతన ఇస్త్రీ పెట్టెను బహూకరించారు. ఈ సందర్భంగా జనసేన సభ్యులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రెసిడెంట్ నంబూరి విజయ్, వైస్ ఎంపిపి, ఎర్రగుప్పుల నాగరాజు, ఎంపిటిసి దాసిరెడ్డి పుణ్యవతి, నాయకులు నిమ్మన వీరశేఖర్, కాపువరపు రామకృష్ణ, కుంపట్ల రమేష్, మండేల శ్రీను, గోపరాజు విశ్వతేజ, పూసల సుబ్బారావు, పితాని లక్ష్మణ్, నంబూరి పెదబాబు, మానేపల్లి నరేష్, బెల్లంకొండ ఈశ్వర్, రజక నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, మానేపల్లి సాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

నేడు పలు అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆచంట

ఆచంట నియోజకవర్గంలో మంగళవారం పలు అభివద్ధి పనులకు ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు, ఎంపీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎంఎల్‌సి వంకా రవీంద్రనాథ్, కొత్తపేట ఎంఎల్ఎ జగ్గిరెడ్డి పాల్గొంటారు. ఉదయం తొమ్మిది గంటలకు పెనుమంట్ర మండలం సోమరాజు ఇలింద్రపర్రులో గ్రామ సచివాలయం, హెల్త్ సెంటర్, బిసి కమ్యూనిటీ హాలు, మల్లిపూడి గ్రామంలో డిజిటల్ లైబ్రరీ, ఫుట్ పాత్ బ్రిడ్జి, జుత్తిగ గ్రామంలో రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్, ఆచంట గ్రామం బాలంవారిపాలెంలో గ్రామ సచివాలయం, ఆచంట వేమవరంలో రోడ్లు, పెనుమంచిలిలో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, కందరవల్లి గ్రామంలో హెల్త్ సెంటర్, కోడేరులో గ్రామ సచివాలయం, కోడమంచిలి గ్రామంలో రైతు భరోసా కేంద్రం హెల్త్ సెంటర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, కార్యకర్తలు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

శ్రీనివాస్‌చౌదరికి గ్రంధి పరామర్శ

ప్రజాశక్తి - వీరవాసరం

మండలంలోని అండలూరు ఎంపిటిసి సభ్యులు బొల్లంపల్లి శ్రీనివాస్ చౌదరి మాతృమూర్తి నాగరత్నం ఇటీవల మృతి చెందారు. ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్, వైసిపి నాయకులు, కార్యకర్తలు శ్రీనివాస్ చౌదరిని సోమవారం పరామర్శించి నాగరత్నం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎఎంసి ఛైర్మన్ కోటిపల్లి బాబు, జెసిఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు పోలిశెట్టి దాస్, వీరవాసరం మండల అగ్రికల్చర్ ఛైర్మన్ గొలగాని సత్యనారాయణ, కొణితివాడ ఉపసర్పంచి నాగరాజు శ్రీనివాసరాజు , తోలేరు ఉపసర్పంచి భోగిరెడ్డి శ్రీనివాస్, వైసిపి నౌడూరు గ్రామ అధ్యక్షులు దేవిరెడ్డి గోపాలకృష్ణ ఉన్నారు. అనంతరం కొనితివాడ వైసిపి నాయకులు నాగరాజు సీతారామరాజు భార్య సత్యవతి ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను ఎంఎల్ఎ గ్రంధి పరామర్శించారు.

కార్యక్రమంలో పితాని సత్యనారాయణ

ఆచంటలో 'ప్రజల వద్దకు పితాని'

ప్రజాశక్తి - ఆచంట

ఆచంటలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రజల వద్దకు పితాని కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నిధులు, విధులు లేని కార్పొరేషన్లు పెట్టి, కూర్చునేందుకు కుర్చీలు కూడా లేకుండా చేసి, కనీసం ముఖ్యమంత్రిని కలిసి మాట్లాడలేని దౌర్భాగ్య పరిస్థితిలో ఛైర్మన్లు ఉన్నారన్నారు. అరాచక పాలనకు స్వస్తి పలికి రానున్న ఎన్నికల్లో జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థిని గెలిపించి పవన్‌కల్యాణ్ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి సూర్య ప్రకాష్, నియోజకవర్గ పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు గొడవర్తి శ్రీరాములు, జెడ్‌పిటిసి సభ్యులు ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపిపి దిగమర్తి సూర్యకుమారి, వైస్ ఎంపిపి ఎర్రగుప్పుల నాగరాజు, తాళం శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు దాసిరెడ్డి పుణ్యవతి, జనసేన మండలాధ్యక్షులు జవ్వాది బాలాజీ నాయుడు, నంబూరి విజయ్, నెక్కంటి ప్రభాకర్, పితాని లక్ష్మణ్, నిమ్మల శేఖర్, తమ్మినీడి ప్రసాద్ పాల్గొన్నారు.


పుట్టినరోజు వేడుకల్లో ప్రభాకర్

ఘనంగా ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు వైసిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల కన్వీనర్ విపర్తి ప్రభాకర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ సత్కరించి కేక్ కటింగ్ చేసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు వైసిపి నేతలు ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గంగయ్య

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని కాళ్లకూరు గ్రామానికి చెందిన సోడదాసి గంగయ్య కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ తులసి రెడ్డి తనను ఈ పదవికి ఎంపిక చేసినట్లు ఆయన సోమవారం చెప్పారు. ఎఐసిసి ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి మాణిక్యం ఠాగూర్, ఎపి పిసిసి రధసారధి షర్మిలారెడ్డి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనను నియమించినందుకు గంగయ్య కృతజ్ఞతలు తెలిపారు. సోడదాసి గంగయ్య రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎంపికకావడం పట్ల అంకెం సీతారామ్, పిసిసి సభ్యులు మత్తే రాజకుమార్, ఎఐసిఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండా రాజేష్‌కుమార్, బొర్రా పార్థు, ఎస్.నాగకేశవ, ఎస్.అప్పలరాజు, ఆదికేశవ్, జి.వెంకటరత్నం, పలువురు నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

సిపిఎం సానుభూతిపరుడు కేతా లెనిన్ మృతి

ప్రజాశక్తి - యలమంచిలి

లెనిన్ మృతదేహానికి నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

సిపిఎం సీనియర్ నాయకులు మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన కేతా సూర్యరావు మనవడు కేతా లెనిన్(46) కిడ్నీ సంబంధిత వ్యాధితో కాకినాడలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి ఆదివారం రాత్రి మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. లెనిన్ మృతదేహాన్ని లెనిన్ మృతి వార్త తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, మండల కార్యదర్శి కానేటి బాలరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాతిరెడ్డి జార్జి సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ లెనిన్ గతంలో పార్టీ సభ్యునిగా కొనసాగిన కాలంలో చాలా చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేవారని, అనంతరం ఉద్యోగరీత్యా గ్రామాంతరం వెళ్లడంతో పార్టీకి దూరమైనప్పటికీ ఎల్లప్పుడూ తన భార్య రాగిణి, తాత కేతా సూర్యారావు పార్టీ ఉద్యమాల్లో పాల్గొనే ప్రతి సందర్భంలోనూ వారికి అండగా నిలిచి ప్రోత్సహించేవారన్నారు. అటువంటి పార్టీ సానుభూతి పరుడిని కోల్పోవడం విచారకరమన్నారు. అనంతరం సూర్యరావును ఓదార్చారు. వారితో పాటు సిపిఎం నాయకులు చెల్లుబోయిన వడ్డీ కాసులు, దేవ సుధాకర్, సరిపల్లి జయప్రభ, జిల్లెల్ల ప్రశాంతి, ముస్కోడి జయశ్రీ, నాగమణి, ముమ్మిడివరపు ఆంజనేయులు, తెన్నేటి స్టాలిన్, భాస్కరరావు, గోగినేని శ్రీను, మురాల రాజేష్ ఉన్నారు.

లెనిన్ (ఫైల్)

ప్రముఖుల సంతాపం

లెనిన్ మృతి పట్ల సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్), సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం, మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, సీనియర్ నాయకులు వలవల శ్రీరామమూర్తి సంతాపం తెలిపారు.

రానున్న ఎన్నికల్లో వైసిపిదే విజయం

ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పార్టీలోకి ఆహ్వానిస్తున్న విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్

ఎన్ని పార్టీలు కలిసి వచ్చినా రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా జగన్ మరోసారి అధికారంలోకి రావడం ఖాయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కొవ్వాడ గ్రామానికి చెందిన క్షత్రియ యూత్ ఉద్దరాజు రాజేష్ వర్మ ఆధ్వర్యంలో ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో గ్రంధి శ్రీనివాస్ సమక్షంలో పలువురు వైసిపిలో చేరారు. వారందరికీ ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ పార్టీ కండువా కప్పి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలందరి సహకారంతో మరోసారి ప్రజా ప్రభుత్వాన్ని స్థాపించడం ఖాయమరన్నారు. 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని సిఎం జగన్ నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర యువత నాయకులు గ్రంధి రవితేజ, ఉద్ధరాజు రాజేష్ వర్మ, ఉద్దరాజు అప్పలరాజు, కూనప రాజు దుర్గారాజు, ముదునూరి శివనాగరాజు, అల్లూరి వెంకటకృష్ణంరాజు, పి.చల్లారావు, సుబ్రహ్మణ్యం, కూనప రాజు వాసురాజు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఎఎంసి మాజీ ఛైర్మన్ తిరుమాని ఏడుకొండలు, కొల్లి ప్రసాద్ పాల్గొన్నారు.

మాంటిస్సోరిస్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న వక్తలు, పాఠశాల సిబ్బంది

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

ఉల్లంపర్రు మాంటిస్సోరీస్ విద్యార్థులు సైంటిఫిక్, ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. విద్యార్థులను పాలకొల్లు మున్సిపల్ కమిషనర్ శేషాద్రి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఐఎఎస్, ఐపిఎస్ అవ్వడానికి ఈ అప్లికేషన్ మెథడ్‌లు వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు, స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. అడ్మినిస్ట్రేటరు మద్దాల వాసు విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దాల రాంప్రసాద్, స్కూల్ ప్రిన్సిపల్ వసంత లక్ష్మి పాల్గొన్నారు.

ముగిసిన కౌలు రైతుల రాష్ట్ర శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - భీమవరం

బిజెపి విధానాలతో కార్మిక రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి.సుబ్బారావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాధాకృష్ణ అన్నారు. రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో రెండు రోజుల నుంచి జరుగుతున్న కౌలు రైతుల సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు సోమవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతులు, కౌలురైతుల పరిస్థితి మరింత దిగజారిందన్నారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు లేక, కార్మికులకు కనీస వేతనాలు లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ధనాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతూ ప్రజలపై అంతులేని ధరల భారాన్ని మోపుతున్నారన్నారు. ఈ నెల 16న బిజెపి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జరిగే గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతుల్లో సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, కార్యదర్శివర్గ సభ్యులు టి.గోపాల్, పి.రంగారావు, సిహెచ్.సైదులు, ఎం.రామాంజనేయులు, బి.శ్రీనివాస్, వి.రాజబాబు,సుధాకర్ పాల్గొన్నారు.

'టిడిపి, జనసేన కూటమికి అనుకూలంగా సర్వేలు'

ప్రజాశక్తి - నరసాపురం

టిడిపి-జనసేన కూటమికి అన్ని సర్వేలు అనుకూలంగా ఉన్నాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ శాసనమండలి ఛైర్మన్ ఎంఎ.షరీఫ్ అన్నారు. టిడిపి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిడిపి, జనసేన నేతలు సమన్వయంతో పనిచేయాన్నారు. టికెట్లు ఇంకా ఎవరికీ కేటాయించలేదని, టిడిపి, జనసేన అధిష్టానాలు కూర్చుని నిర్ణయిస్తారని తెలిపారు. వైసిపి దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడాలన్నారు. జగన్ చేస్తున్న దుర్మార్గాలను నిజాయితీగా కాంగ్రెస్ పార్టీ తరపున జగన్ సొంత చెల్లి ధైర్యంగా ప్రశ్నిస్తున్నారు. టికెట్లు ఎవరికి ఇచ్చినా కేడర్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు, టిడిపి నాయకులు కొవ్వలి యతిరాజ రామ్మోహన్‌నాయుడు, కొల్లు పెద్దిరాజు, కొప్పాడి రవీంద్ర, జక్కం శ్రీమన్నారాయణ, గునిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

వెంకట సత్తిరాజు మృతి తీరని లోటు

ప్రజాశక్తి - ఉండి

టిడిపి సీనియర్ నాయకులు వేగేశ్న వెంకట సత్తిరాజు మృతి పార్టీకి తీరని లోటని ఉండి మాజీ ఎంఎల్ఎ, శివ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత వేటుకూరి వెంకట శివరామరాజు (కలవపూడి శివ) అన్నారు. వెంకటసత్తిరాజు మృతదేహానికి శివరామరాజు పూలమాలవేసి నివాళులర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా ఉన్న వెంకట సత్తిరాజు కొన్నేళ్లుగా వయసు రీత్యా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నప్పటికీ తమకు ఎన్నో సలహాలు అందిస్తూ తమ రాజకీయ ఉన్నతికి సహకరించారన్నారు. ఎఎంసి మాజీ ఛైర్మన్, వెంకట సత్తిరాజు మేనల్లుడు సాగిరాజు సాంబశివరాజు మాట్లాడుతూ వెంకట సత్తిరాజు మృతి తమ కుటుంబానికి తీరని లోటన్నారు. వెంకట సత్తిరాజు మృతదేహానికి టిడిపి నాయకులు ముదునూరి కృష్ణంరాజు, కరిమెరక శ్రీను నివాళులర్పించారు.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd
(Sponsor: CANARA BANK)
HOME LOANS • DEPOSITS
(CIN : L85110KA1987PLC008699)
2-1-50, ప్లాట్ నెం.4, గ్రౌండ్ ఫ్లోర్, ఎస్‌విఆర్ టవర్స్,
జె.పి.రోడ్, భీమవరం-534202. ఫోన్: 7625 013254
08816- 297744, ఇ-మెయిల్: bhimavaram@canfinhomes.com

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని క్రింద కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారునకు సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొనబడిన బకాయి **రూ.13,33,820/- (అక్షరాల పదమూడు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల ఇరవై రూపాయలు మాత్రమే)** మరియు తిరిగి చెల్లించే వరకు వడ్డీతో సహా నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిన **ఋణగ్రహీతలు: శ్రీ నక్కెళ్ళ వెంకట అప్పారావు మరియు శ్రీ నక్కెళ్ళ కృష్ణారావు** గార్లను కోరుతూ **తేది. 01.12.2023న డిమాండ్ నోటీసు** జారీచేశారు.

ఋణగ్రహీతలు సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 8తో కలిపి చదువుకొనవలసిన సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు **తేది. 08.02.2024న** దిగువ వివరించిన ఆస్తిని **స్వాధీనత** తీసుకొన్నారు.

ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తుల విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలు గమనించవలెను.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైన **రూ.13,33,820/- (అక్షరాల పదమూడు లక్షల ముప్పై మూడు వేల ఎనిమిది వందల ఇరవై రూపాయలు మాత్రమే)** మరియు వడ్డీ కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం ఎస్ఆర్ఓ, వీరవాసరం మండలం, వీరవాసరం గ్రామం, ఆర్ఎస్ నెం.536/8లో, డి.నెం. 12-19 వద్ద ఉన్న 194 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం అందుగల రెసిడెన్షియల్ భవనము యావత్తు ఆస్తి నందు అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా. **హద్దులు: తూర్పు**: ఉమ్మడి నడకదారి, **దక్షిణం**: పంచాయితీ రోడ్ (పుంత), **పడమర**: ఎన్. పెద్దరామారావు గారి స్థలం మరియు లేన్, **ఉత్తరం**: డి. అప్పన్న గారి స్థలం మరియు లేన్.

తేది : 12.02.2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : భీమవరం కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

నేడు రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లుకు చెందిన స్వాతంత్ర సమరయోధులు, విద్యాదాత అద్దేపల్లి సత్యనారాయణమూర్తి 125వ జయంతి సందర్భంగా ఆయన స్థాపించిన ఎఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 13వ తేదీ మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు తెలిపారు. ధర్మారావు ఫౌండేషన్ తరపున ప్రతినెల ఆయన జయంతి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

పోలియో నిర్మూలనకు రోటరీ కృషి

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మాంటిస్సోరిస్ విద్యాసంస్థలు అధినేతలో ఒకరైన మద్దాల వాసు రోటరీ ఇంటర్నేషనల్ ద్వారా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పోలియో ఛైర్మన్‌గా ఎంపికయ్యారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి రోటరీ జిల్లా 3020 పరిధిలోని ఆరు జిల్లాలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమం సోమవారం బొబ్బిలిలో నిర్వహించారు. ప్రపంచంలో పోలియోను నిర్మూలిచడంలో రోటరీ అత్యంత సమర్థవంతంగా పనిచేస్తుందన్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ పోలియో నిర్మూలన కోసం చేసే సహాయాన్ని రోటరీ ద్వారానే చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వాసును 2024-25 రోటరీ గవర్నర్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు అభినందించారు.

డిగ్రీ కళాశాలలో సర్టిఫికెట్ కోర్సులు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్, రాజనీతి శాస్త్రం, తెలుగు శాఖలో కరాటే, గాంధీయన్ స్టడీస్, తెలుగు జర్నలిజంలో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ శోభారాణి తెలిపారు. సాధారణ విద్యతోపాటు అదనంగా ఈ కోర్సులు బోధించనున్నారని, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పాలకొల్లుకు చెందిన ధనాని సూర్యప్రకాష్ కరాటేలో శిక్షణ ఇస్తారని తెలిపారు.

PASSPORT CHANGE IN NAME

THOTA BHASKARA RAO, S/o.Brahmayya, H.No.5-3-68, Mekala kamela Steet, Mentevari Thota, Bhimavaram, W.G.Dt., Andhra Pradesh, Pin: 534201. I have Changed my name from **TOTA BHASKARARAO (Old Name) to THOTA BHASKARARAO (New Name)** Hence after all my Documents and Cor respondents will be continue with my **New Name THOTA BHASKARA RAO.**

THOTA BHASKARA RAO
S/o.Brahmayya, Mentevari Thota
Bhimavaram, W.G.Dt. Ph:9010634555

PASSPORT CHANGE IN NAME

THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI, S/o.Thota Bhaskara rao, H.No.5-3-68, Mekala kamela, Mentevari Thota, Bhimavaram, Pin: 534201. W.G.Dt., Andhra Pradesh, I have Changed my name from **TOTA MOHAN MURALI VENKATA BRAHMAJI (Old Name) to THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI (New Name)** Hence after all my Documents and Correspondents will be continue with my **New Name THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI.**

THOTA MOHAN MURALI VENKATA BRAHMAJI,
S/o.Bhaskararao, Mentevari Thota,
Bhimavaram, W.G.Dt. Ph:9010634555

PASSPORT CHANGE IN NAME

THOTA JAYA LAKSHMI, W/o.Bhaskara rao, H.No.5-3-68, Mekala kamela, Mentevari Thota, Bhimavaram, W.G.Dt., Andhra Pradesh, Pin: 534201. I have Changed my name from **TOTA JAYALAKSHMI (Old Name) to THOTA JAYALAKSHMI (New Name)** Hence after all my Documents and Cor respondents will be continue with my **New Name THOTA JAYA LAKSHMI.**

THOTA JAYALAKSHMI
W/o.Bhaskararao, Mentevari Thota
Bhimavaram, W.G.Dt. Ph:9010634555

IN THE COURT OF THE
HON'BLE III ADDL. JR. CIVIL
JUDGE CUM - EXCISE
MAGISTRATE
AT SANGAREDDY
0.S. NO. 1341 OF 2022.

Between :
Gangyada Laxmi & another
...Plaintiffs
AND
Yerra Laxmi & Yellamma & Others
...Defendants

NOTICE

To
Sri. Sheshaganapati Seetaramaraju,
S/0. Ramakrishna Raju, Age : 55 yrs,
Occ: Agri, R/0. H.No. 79-8-10, Postal Colony, Rajamandri, West Godavari district.

Whereas the plaintiffs has filed the suit for partition and separate possession in respect of suit schedule properties against you and others. The case stands posted on 29-02- 2024 for your appearance either in person through an advocate before the said court on the said date at 10.30 a.m. if you fails to appear on the said date and time before the said court the case will be decided as per law.

/ BY ORDER OF THE COURT / /
V.MANJULA REDDY,
Advocate,
Sangareddy.
CELL NO. 8522944746.